క్లుప్తంగా

నైపుణ్యాన్ని పెంచుకోవాలి

ఖమ్మం సహకారనగర్: విద్యార్థులు ఇంగ్లిష్ నైపుణ్యాన్ని పెంచుకోవాలని అసిస్టెంట్ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ట అన్నారు. బుధవారం టేకులపల్లిలోని డైట్ కళాశాలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. డీఈడీ విద్యార్థులకు ఇంగ్లిష్ ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్ బాలమురళీ, వైజీకే మూర్తి, పద్మ, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి

కామేపల్లి: మండలంలోని రుక్కితండ గ్రామానికి చెందిన జాటోత్ మ్యాజీ (105) బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. అనంతరం కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

గురుకులంలో హరితహారం

రఘునాథపాలెం: రఘునాథపాలెంలోని జ్యోతిరావుపూలే బాలుర గురుకుల పాఠశాలలో బుధవారం హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. పాఠశాల ఆర్‌సీఓ టి.అంజలి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి విద్యార్థుల చేత మొక్కలు నాటించారు. స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కేసులు ఎత్తివేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: పీడీఎస్‌యూ కార్యకర్తలపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, కార్యకర్తలను ఇబ్బందుల పెట్టొద్దని కోరుతూ సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు బుధవారం నగర ఏసీపీ రమణమూర్తికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ఆవునూరి మధు మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన సంస్థ నాయకుల అక్రమ అరెస్టులను ఆపాలన్నారు.

భద్రతకు ప్రాధాన్యత ఇవ్వండి

ఖమ్మంమయూరిసెంటర్: ఆర్టీసీ సిబ్బంది, డ్రైవర్లు భద్రతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలని ఎంవీఐ జేఎస్ శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఖమ్మం డిపోలో ప్రమాదరహిత వారోత్సవాలను ఎంవీఐ ప్రారంభించారు. అనంతరం ఉద్యోగులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ సూపర్‌వైజర్లు, వెల్ఫేర్ బోర్డ్ మెంబర్ శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చేనేత వస్త్ర ప్రదర్శన మేళా ప్రారంభం



వస్త్ర ప్రదర్శనను ప్రారంభిస్తున్న మురళి

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని పెవిలియన్ గ్రౌండ్‌లో పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన ప్రదర్శన, విక్రయ మేళా బుధవారం ప్రారంభమైంది. ఈ మేళాను పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కార్పొరేటర్ కమర్తపు మురళి ప్రారంభించగా.. టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, పుట్టపాక సర్పంచ్ సామల భాస్కర్, చేనేత సహకార సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సామల విజయలక్ష్మి, గజం పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

సన్మానం..

కామేపల్లి: కామేపల్లి హైస్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ఇటీవల బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు హెచ్ఎం శైలా ఆధ్వర్యాన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రాయల' జీవితం ఆదర్శం

ఖమ్మంమయూరిసెంటర్: రాయల చంద్రశేఖర్ 50 ఏళ్ల విప్లవ జీవితం ఎంతో గొప్పదని, ఎందరికో ఆదర్శం, ఆచరణీయమని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ నగర టూటౌన్ కమిటీ ఆధ్వర్యాన స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో పార్టీ కేంద్ర కంట్రోల్ కమిషనర్ చైర్మన్, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు రాయల చంద్రశేఖర్ సంతాప సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 28న పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యాన వైరా రోడ్డులో రాయల సంస్మరణ సభ నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఆవుల అశోక్‌కుమార్, పార్టీ డివిజన్ కార్యదర్శి ఝాన్సీ, జిల్లా నాయకులు శోభ, అరుణోదయ జిల్లా అధ్యక్షులు యోగానందం, డివిజన్ నాయకులు సురేష్, సత్తార్, చందు, మమత, లక్ష్మణ్, రవీందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి వితరణ

ఖమ్మంగాంధీచౌక్: నగరంలోని మామిళ్లగూడెం వివేకానంద పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని విద్యకు నియోగి బ్రాహ్మణ సేవా సంఘం బుధవారం రూ.6,116లను వితరణ చేసింది. ఈ వితరణను నేరుగా పాఠశాల కరస్పాండెంట్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కోసూరి ప్రసాద్, కార్యదర్శి గంట్యాల శ్రీనివాసరావు, చకిలం శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

ఇక పారిశుద్ధ్యం మరింత మెరుగు..



జేసీబీలను పరిశీలిస్తున్న మేయర్ నీరజ, కమిషనర్ అభిషేక్ అగస్త్య

- ప్రత్యేక డ్రైవ్‌తో శానిటేషన్ పనులు
- 60 డివిజన్లలో గ్యాంగ్ వర్క్ నిర్వహణ
- మేయర్ పునుకొల్లు నీరజ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించామని, సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టామని నగర మేయర్ పునుకొల్లు నీరజ అన్నారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగాపారిశుద్ధ్య పనుల కోసం ఏర్పాటు చేసినకార్మికులు, జేసీబీలు, ట్రాక్టర్లను బుధవారం నగరంలోని ఎన్‌ఎస్‌పీ గెస్ట్ హౌజ్ వద్ద కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యతో కలిసి మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నగరంలోని పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు చర్యలకు ఉపక్రమించి గ్యాంగ్ వర్కర్ల ద్వారా తొలి రోజు తొమ్మిది డివిజన్లలో శానిటేషన్ పనులు చేపడుతున్నట్లు చెప్పారు. తొమ్మిది డివిజన్లకు 9 టీంలను ఏర్పాటు చేసి ఒక్కో టీంలో 12 మంది కూలీలు, ఒక ట్రాక్టర్, ఒక జేసీబీని ఏర్పాటు చేశామన్నారు. విలీన పంచాయతీలు, శివారు ప్రాంతాల్లో రెండు రోజుల పాటు, పారిశుద్ధ్యం మెరుగుగా ఉన్న డివిజన్లలో అవసరం మేరకు పనులు చేయిస్తామన్నారు. మున్సిపల్ కార్మికులు రోజువారీగా ఇంటింటి చెత్త సేకరణ, రోజువారీ పనుల్లో ఉంటారన్నారు. 60 డివిజన్‌లలో గ్యాంగ్‌వర్కర్లతో పారిశుద్ధ్య పనులు చేయిస్తామని, ఈ సమస్యలపై ప్రజల నుండి వచ్చిన వినతులను పరిగణలోకి తీసుకొని పనులు చేయిస్తామన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ప్రజలు కేఎంసీ సిబ్బందికి సహకరించాలని, ఇంటింటి చెత్త సేకరణలో నేరుగా కార్మికులకు గృహాల వ్యర్థాలను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ నె.సంపత్‌కుమార్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, తేజావత్ హుస్సేన్, పల్లెబోయిన భారతి చంద్రం, దండా జ్యోతిరెడ్డి, ఈఈ కృష్ణాలాల్, పబ్లిక్ హెల్త్ ఈఈ రంజిత్, డీఈ ధరణి, ఎన్విరాన్‌మెంట్ ఏఈ ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పనులను పరిశీలించిన కమిషనర్..

పారిశుద్ధ్య ప్రత్యేక డ్రైవ్ పనులు బుధవారం ఉదయం ప్రారంభం కాగా సాయంత్రం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య పరిశీలించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత మేర పనులు పూర్తి చేశారు, పని చేసిన ప్రాంతంలో పారిశుద్ధ్యం ఎలా ఉందని పరిశీలించారు. ఈక్రమంలో స్థానికులతో మాట్లాడి పనులపై ఆరా తీసి సిబ్బందికి పలు సూచనలు చేశారు.



స్థానికులతో మాట్లాడుతున్న కమిషనర్

సమస్యల పరిష్కారం కోసం సంతకాల సేకరణ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని టూటౌన్ ప్రాంత పరిధిలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని బుధవారం రాపర్తినగర్ సెంటర్‌లో సీపీఎం ఆధ్వర్యాన స్థానిక ప్రజల నుంచి సంతకాల సేకరణ చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వై.విక్రమ్ మాట్లాడుతూ.. నగరంలో కొంతకాలంగా నగరంలో కుక్కలు, కోతుల బెడద ఎక్కువై వీధుల వెంట నడవలేని పరిస్థితి నెలకొందన్నారు. అంతర్గత రోడ్లన్నీ గుంతలమయంగా మారాయని, పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా ఉందని, ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి విషకీటకాలకు ఆవాసాలుగా మారుతున్నాయన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, మాజీ కౌన్సిలర్ నర్రా రమేష్, శెట్టి రవీందర్, హుస్సేన్, ఫకీరు సాహెబ్, నాగేశ్వరరావు, మల్లికార్జున్‌రెడ్డి, వాసు, గుమ్మడి భిక్షం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సంతకాల సేకరణలో నాయకులు

జ్యూట్‌బ్యాగ్‌లు ఆవిష్కరించిన కలెక్టర్

ఖమ్మంసహకారనగర్: ఖమ్మంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యాన రూపొందించిన జ్యూట్ బ్యాగులను కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఆవిష్కరించారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్యతో కలిసి బ్యాగ్‌లను ఆవిష్కరించిన కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ వాడకం మానేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బ్యాగ్‌లతో కలెక్టర్, తదితరులు

వీవీపాలెం సొసైటీని సందర్శించిన టెస్కాబ్ బృందం

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెం సహకార సంఘాన్ని బుధవారం హైదరాబాద్ నుంచి వచ్చిన టెస్కాబ్ బృందం సందర్శించింది. సొసైటీలో వ్యాపారాలు, రుణాలు, రైతుల వివరాలు, గోదాం నిర్వహణ, రికార్డుల నమోదు, బంగారం తాకట్టుపై రుణాలు, దీర్ఘకాలిక అప్పులు, వాటి వసూళ్లు తదితర వాటిపై బృందం సీఈఓ తిరుపతిరావు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తనిఖీల్లో భాగంగా బృందం సొసైటీని సందర్శించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రావూరి సైదబాబు, వైస్ చైర్మన్ రావేళ్ల శ్రీనివాసరావు, ఏబీమార్క్ బ్రాంచ్ మేనేజర్ ఇందు, సూపర్ వైజర్ జానిమియా తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్రూం ఇళ్లను పరిశీలించిన ఎంపీడీఓ

కూసుమంచి: కూసుమంచిలోని డబుల్ బెడ్రూం కాలనీని బుధవారం ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ పరిశీలించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఇళ్ల మధ్య రహదారులపై నీరు నిల్వ ఉండడంతో మట్టిని పోయించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కాలనీలో పారిశుద్ధ్య పనులను చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాంచందర్, గ్రామ కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రఘునాథపాలెం పాఠశాలను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్

రఘునాథపాలెం: మండలకేంద్రమైన రఘునాథపాలెం జెడ్పీహెచ్‌ఎస్ పాఠశాలను బుధవారం డిప్యూటీ డైరెక్టర్(స్టేట్ ఆడిట్) బి.హుస్సేన్ పరిశీలించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరును పరిశీలించి విద్యార్థులు, వంట నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ప్రతీ రోజు ఇదే మాదిరిగా భోజనం ఉండాలని, మెనూను కచ్చితంగా అమలు జరిగేలా పర్యవేక్షణ చేయాలని పాఠశాల హెచ్ఎం ఎం.వెంకటేశ్వర్లును ఆదేశించారు.

దోపిడీ విముక్తికి ఐక్యం కావాలి

ఖమ్మంరూరల్: దోపిడీ విముక్తికి కార్మికులు ఐక్యం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్రి ప్రసాద్ అన్నారు. మండలంలోని కాచిరాజుగూడెంలో బుధవారం జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడారు. నేటి సమాజంలో తక్కువ వేతనంతో పని చేస్తుంది వ్యవసాయ కూలీలేనన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కుట్రలను కార్మికులు ఎండగట్టాలని, ఇందుకోసం ఐక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకుల పి.సంగయ్య, వి.నాగేశ్వరరావు, ఎ.శ్రీనివాస్, పి.వెంకటేశ్వర్లు, వి.సుదర్శన్‌రెడ్డి, తోట పెదవెంకటరెడ్డి,పి. వెంకటరమణ, వెంకట్రావు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్ ఎ.సంపత్‌కుమార్ అన్నారు. బుధవారం కేఎంసీలో మహిళా సంఘాల సభ్యులతో నిర్వహించిన సమావేశంలో మహిళాశక్తి పథకాలపై అవగాహన కల్పించారు. మహిళా శక్తి పథకంకు సంబంధించి మహిళా సంఘాలకు ఉండాల్సిన అర్హతలను వివరించారు.

రేపు సర్వసభ్య సమావేశం

నేలకొండపల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 26న నిర్వహిస్తున్నట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ ఎం.యర్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. సభ్యులు, అధికారులు నివేదికలతో సకాలంలో హాజరు కావాలని, ఎంపీటీసీలు, జెడ్పీటీసీ పదవీ కాలం ఆగస్టు 6తో ముగియనుండడంతో పాలకవర్గానికి ఇదే చివరి సమావేశం అన్నారు.

నివాళి..

కామేపల్లి: మండలంలోని పొన్నేకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గింజల వెంకటనారాయణరెడ్డి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈమేరకు నర్సింహారెడ్డి, సత్యనారాయణ, హన్మంతరావు, వీరభద్రం, మల్లిబాబు యాదవ్, తదితరులు నివాళులర్పించారు.

నియామకాలు

ఖమ్మం మామిళ్లగూడెం: సేవాలాల్ సేన ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడిగా గూగులోత్ రాజ్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షుడు భూక్య సంజీవ్‌నాయక్, రైతు సంఘం అధ్యక్షుడు కిషన్‌నాయక్, జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్ నాయక్ చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సురేష్‌నాయక్, పృథ్వీనాయక్, భద్రూనాయక్, రాజునాయక్, సుశీలబాయి, కిషన్, నెహ్రూనాయక్‌లు అభినందించారు.

తిరుమలాయపాలెం ఎంపీడీఓగా సిలార్‌సాహెబ్..

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం మండల ఎంపీడీఓగా సిలార్‌సాహెబ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శేషాద్రి మెదక్ జిల్లాకు బదిలీ కాగా, మహబూబాబాద్ జిల్లా తొర్రూరు నుంచి సిలార్‌సాహెబ్ ఇక్కడకు వచ్చారు. అలాగే మండల ఎంపీఓగా ముదిగొండ నుంచి బదిలీపై వచ్చిన సూర్యనారాయణ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎంపీఓ రాజేశ్వరి కొణిజర్లకు బదిలీ అయ్యారు.

ఇన్‌చార్జ్ తహసీల్దార్‌గా ఇమ్రాన్

నేలకొండపల్లి: స్థానిక తహసీల్దార్ గౌరి శంకర్ హన్మకొండ బదిలీ కావడంతో బుధవారం రిలీవ్ అయ్యారు. అదే కార్యాలయంలో పని చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ ఇమ్రాన్‌కు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించగా.. బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు బదిలీ

కామేపల్లి: కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో సూపర్‌వైజర్లు, సిబ్బంది బదిలీ అయినట్లు ఐసీడీఎస్ సీడీపీఓ దయామణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. బదిలీలో ఎనిమిది మంది సూపర్‌వైజర్లు, నలుగురు కార్యాలయ సిబ్బంది ఉన్నట్లు చెప్పారు.

పండ్లు పంపిణీ

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన తాండ్ర వినోద్‌రావు పుట్టిన రోజు సందర్భంగా యువసేన ఆధ్వర్యాన బుధవారం ఖమ్మం వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. తొలుత కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తాండ్ర, వినోద్, భార్గవ్ మోహన్, నవీన్, ప్రవీణ్, రామ్‌చరణ్, జావీద్ అలీ, మణికంఠ, అభిరామ్‌పాల్గొన్నారు.


బీమా చెక్కులు అందజేత

కామేపల్లి : కొండాయిగూడెం సొసైటీ పరిధిలోని రైతులు ఇటీవల ఇద్దరు మృతి చెందగా వారికి గ్రూప్ ఇన్సూరెన్స్ కింద మంజూరైన చెక్కులను సొసైటీ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు బుధవారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు గుగులోత్ సక్రు, డైరెక్టర్లు దండగల దేవేందర్, దొడ్డ మల్లేష్, అంబడిపూడి వెంకటేశ్వర్లు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, మేకపోతుల మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కేటీఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను కూసుమంచి, ఖమ్మం, కామేపల్లి, నేలకొండపల్లి మండలాల్లో బుధవారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి, పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. కేటీఆర్ తెలంగాణ భవిష్యత్‌కు ఆశాకిరణమని కొనియాడారు.

– కూసుమంచి/ఖమ్మంమయూరిసెంటర్/కామేపల్లి/నేలకొండపల్లి



ఖమ్మంలో నిత్యావసరాలు, దుస్తులు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నిరసిస్తూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యాన, దేశ భవిష్యత్తుకు దిక్సూచి అయిన విద్యారంగాన్ని కేంద్రం విస్మరించిందని పీడీఎస్‌యూ ఆధ్వర్యాన బుధవారం నగరంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. బడ్జెట్‌లో రైతు పండించిన పంటలకు మద్దతు ధరల ప్రస్తావన లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల ఆజాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదినేని రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా నాయకులు శ్రీనివాసరావు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గాలి అంజయ్య, వంశీ, భారత్, అఖిల్, అనిల్, అనూష, దీపిక, తదితరులు పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం..

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణపై బీజేపీ సర్కార్ అనుసరించిన తీరు దుర్మార్గమని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం నగరంలోని బైపాస్ రోడ్‌లో కొత్త బస్టాండ్ వద్ద నిరసన వ్యక్తం చేసి కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆహ్వాన అశోక్, సీహెచ్ శిరోమణి, ఝాన్సీ, మంగతాయి, ఆజాద్, సురేష్, రాకేష్, లలిత, మమత, సంధ్య, సర్దార్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగాన్ని విస్మరించిన కేంద్రం

కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని, ప్రోత్సాహకాలు ఎక్కడ పేర్కొనలేదని కార్పొరేట్లు, సంపన్న వర్గాలను దృష్టిలో ఉంచుకుని బడ్జెట్‌ను రూపొందించారని సీపీఐ జాతీయ సమితి సభ్యుడు, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు బాగం హేమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ రంగాన్ని కూడా కార్పొరేట్ల పరం చేసే క్రమంలోనే వివక్ష ప్రదర్శించారని, భవిష్యత్‌లో వ్యవసాయ రంగ పరిరక్షణకు సంఘటిత పోరాటాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందని హేమంతరావు తెలిపారు.

రెండో రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

తిరుమలాయపాలెం: వంద పడకల ఆస్పత్రిని తిరుమలాయపాలెంలోనే కొనసాగించాలని, పనులు ప్రారంభించాలని కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యాన చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం రెండో రోజుకు చేరాయి. ఈ దీక్షలను తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు కొండబాల కరుణాకర్ ప్రారంభించిమాట్లాడారు. తిరుమలాయపాలెంకు మంజూరైన ఆస్పత్రికి కూసుమంచికి తరలించకుండా ఇక్కడే కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, పప్పుల ప్రసాద్ దొండేటి సుగుణమ్మ టీడీపీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి మల్లంపాటి అప్పారావు, ఇప్పుల పుష్పవతి, మద్దినేని శ్రీనివాస్, దొడ్డ లింగస్వామి, దాసరి మహేందర్, పిట్టల పాపారావు, సౌభాగ్య తదితరులు పాల్గొన్నారు.

సీతారామకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 8 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే సీతారామ ప్రాజెక్టుకు పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ కోరారు. గురువారం శాసనసభలో ప్రవేశపెట్టబోయే బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. చాలా ఏళ్లుగా వివక్షకు గురవుతున్న ఖమ్మం జిల్లాకు నిధుల కేటాయింపులో ప్రాధాన్యతనిచ్చి, త్వరగా ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. ప్రజలపై భారం వేయకుండా ప్రజలు మెచ్చే బడ్జెట్ ప్రవేశపెడతారని ఆయన ఆకాంక్షించారు.

తరగతి గదిలో స్పృహ తప్పిన విద్యార్థి

నేలకొండపల్లి: తరగతి గదిలో పాఠం వింటున్న విద్యార్థి ఒక్కసారిగా స్పృహ తప్పిన ఘటన ఇది. మండలంలోని మంగాపురం తండా ప్రభుత్వ పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న మనోహర్ బుధవారం తరగతి గదిలో స్పృహ కోల్పోయాడు. విద్యార్థికి పిట్స్ వచ్చినట్లు తెలుస్తుండగా, హెచ్ఎం నందిగామ ఆనంద్ 108కు సమాచారం ఇచ్చారు. అంతలోగా చేరుకున్న ఆర్ఎంపీ ప్రాథమిక చికిత్స చేసి ఆపై నేలకొండపల్లి ఆస్పత్రికి తీసుకెళ్లారు.

నోట్ పుస్తకాల వితరణ

ఖమ్మంఅర్బన్: నగరంలోని వేణుగోపాల్‌నగర్‌లో గల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులకు బుధవారం వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యాన నోట్ పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు వితరణ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మోతారపు శ్రావణిసుధాకర్ పాల్గొని దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి భారతి, మాజీ కార్పొరేటర్ మచ్చా నరేందర్, గోపికుమారి, పాఠశాల హెచ్ఎం గుడిపూడి శ్రీనివాసరావు, సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రుణాలివ్వాలి

నేలకొండపల్లి: రైతు రుణమాఫీ పొందిన రైతులకు వెంటనే రుణాలు ఇవ్వాలని కూసుమంచి సహాయ సంచాలకులు ఎస్.విజయచంద్ర సూచించారు. మండలంలోని అప్పలనరసింహాపురంలో బుధవారం క్రాప్ బుకింగ్ వెరిఫికేషన్‌లో భాగంగా పొలాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. రైతు రుణమాఫీ గురించి సందేహాలు నివృత్తి చేశారు. అనంతరం బ్యాంకు అధికారులతో చర్చించారు. రైతులకు వెంటనే రుణాలు ఇప్పించే కార్యక్రమాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అరుణకుమారి, ఏఈఓలు శిరీష, అరవింద్, భవాని తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు దరఖాస్తు చేసుకోండి

కామేపల్లి: అర్హులైన రైతులు రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి అన్నారు. బుధవారం స్థానిక రైతువేదికలో రైతు బీమా దరఖాస్తులను స్వీకరించిన సందర్భంగా ఆమె మాట్లాడారు. వచ్చే నెల 5వ తేదీలోగా కొత్త పట్టారు పాస్ పుస్తకం కలిగి, 18–59 ఏళ్ల లోపు ఉన్నవారు దరఖాస్తు ఫారం, పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జిరాక్స్‌లను ఏఈఓలకు అందించాలన్నారు. గతంలో రైతుబీమాకు అప్లై చేసిన వారు జూలై 30 లోపు మార్పులు చేర్పులు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రీకన్య, మున్ని, ప్రతిభ, ఉష, మహేష్, జగదీశ్వర్, రైతులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి



మాట్లాడుతున్న పీవైఎల్, పీఓడబ్ల్యూ నాయకులు

రఘునాథపాలెం: మండలంలో గిరిజనతండాలు ఎక్కువగా ఉన్న నేపథ్యాన గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహించాలని పీవైఎల్, పీఓడబ్ల్యూ రఘునాథపాలెం మండల కమిటీ ఆధ్వర్యాన బుధవారం మంచుకొండ ప్రాథమిక వైద్యాధికారికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శిరోమణి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోతు ప్రేమ్‌సింగ్‌లు మాట్లాడుతూ.. గ్రామాల్లో నీరు నిల్వలు ఎక్కువగా ఉండడంతోవేపకుంట్ల, రాంక్యాతండ, హరియతండా, పంగిడి, వాంకుడోత్ తండాల్లో జ్వరాలు విజృంభిస్తున్నాయన్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి వైద్య శిబిరాలు నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఆవుల మంగతాయి, జక్కుల భరత్, ధరావత్ రవి, బుక్యా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి

ఖమ్మంమయూరిసెంటర్: గత 15 రోజుల క్రితం విద్యార్థినులే స్వయంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా జిల్లా అధికార యంత్రాంగం స్పందించలేదని, నగరంలోని ప్రభుత్వ వర్కింగ్ ఉమెన్ హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు చింతల రమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి తుడుం ప్రవీణ్ డిమాండ్ చేశారు. బుధవారం ఈ హాస్టల్‌ను డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీల ఆధ్వర్యాన సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. 2020 సంవత్సరం నుంచి ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్ నడుస్తుందని, మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, సూపరింటెండెంట్, వార్డెన్‌లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నారు. విద్యార్థులు కలెక్టర్‌కు వారి గోడు చెప్పుకున్నా.. స్పందించకపోవడం దారుణమని, ఇకనైనా విచారణ జరిపించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రేమ్ కుమార్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్ల సమస్యలు..

తిరుమలాయపాలెం: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఎస్సీ బాలికల హాస్టల్‌ను పరిశీలించి సమస్యలు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. హాస్టల్‌లో సరిపడా గదులు లేవని, హాస్టళ్లలో నెలకొన్న సమస్యలపై సర్వే చేసి సమస్యలు పరిష్కరించాలన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ మండల కార్యదర్శి నాగాటి సురేష్‌తో పాటు సభ్యులు పుట్టల ఉపేందర్, మధు, ప్రభాకర్, ఉపేందర్, రమేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంమయూరిసెంటర్: మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు